తూర్పు గోదావరి



వార్త

శుక్రవారం 22, జూన్ 2018 16 పేజీలు

# జెఎన్‌టియుకెలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## యువత యోగాను అభ్యసించాలి : ప్రొఫెసర్ జి. అబ్బయ్య



ప్రభాతవార్త, జూన్ 21, కాకినాడ :

ఆధునిక యుగంలో ఎన్నో వత్తిళ్ళకు లోనై ప్రజలను అనారోగ్యంపాలు చేస్తుందని, యోగా గురువు కె. సుధ అన్నారు. స్థానిక జెఎన్‌టియుకె ప్రాంగణములో స్టూడెంట్స్ ఎనిటీస్ బిల్డింగ్‌నందు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె యూనివర్సిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఎడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. అబ్బయ్య మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగాను మెరుగైన సాధనమన్నారు. యువత యోగాను అభ్యసించడం వలన చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మానసికంగా పరిపూర్ణత చెందుతారన్నారు. యోగా వలన మనసు, శరీరం తేలిక అవుతుందని మానసిక బలం అంతులేని ఆత్మవిస్వాసం ఏకాగ్రత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె. శ్రీకుమార్, యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా. జి. శ్యామ్‌కుమార్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఎన్. ఎస్. ఎస్. అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా గురు కె. సుధ ఆధ్వర్య పర్యవేక్షణలో ఆసనాలు వేసారు.